## క్లుప్తంగా

### మహిళలకు పెరటి కోళ్లు పంపిణీ



కోళ్లు అందజేస్తున్న ఎంపీపీ శిరీష శ్రీనుబాబు, జెడ్పీటీసీ నాగరాజు తదితరులు

రాంబిల్లి: మహిళల ఆర్థిక , ఆరోగ్య అభివృద్ధికి పెరటి కోళ్ల పెంపకం ఎంతో దోహదపడుతుం దని ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు అన్నారు. డీఆర్‌డీఏ వెలుగు విభాగం ద్వారా 50 యూనిట్లు కోళ్లను మహిళ లకు రాంబిల్లిలో శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్‌రాజు, మండల సచివాలయ కన్వీనర్ రామకృష్ణ పాల్గొన్నారు.

### బస్సు యాత్రను విజయవంతం చేయండి



సీపీఎం సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ నేతలు

అచ్యుతాపురం(అనకాపల్లి): ప్రజల సమస్యల కోసం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జి.కోటే శ్వరరావు పిలుపునిచ్చారు.అచ్యుతాపురం శని వారం నిర్వహించిన సీపీఎం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సెజ్ బాధి తులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్.రాము, కర్రి అప్పారావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

### వెంకన్న ఆలయంలో అన్నసమారాధన

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం లోని కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వ హించారు. జంగులూరు మాజీ సర్పంచ్ లాలం నాగేశ్వరరావు సహకారంతో నిర్వహించిన అన్న సమారాధనలో పలువురు స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు.

### వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

మునగపాక : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరు గుదొడ్లు నిర్మించుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఎం.ఉమామహేష్ కోరారు. మండల పరిషత్ హాలులో శనివారం పంచాయతీ కార్యదర్శు లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 2018 వరకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న వారి వివరాలు సేకరించి ఈ నెల 26లోగా నివేదిక అందజేయాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో మన్మథరావు, ఈవో ఆర్డీ వెంకటలక్ష్మి, మండల పరిషత్ సూపరిం టెండెంట్ ప్రసాద్ పాల్గొన్నారు.

### వరి రైతులను ఆదుకోవాలి

రాంబిల్లి : వర్షాభావంతో పంటలు ఎండిపో తున్న రాంబిల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కర్రి అప్పారావు, ఎం. అప్పలరాజు కోరారు. శనివారం వెల్చూరు, పెదకలవలాపల్లి గ్రామాల పరిధిలో నీరు లేక ఎండిపోతున్న వరి పొలాలను పరిశీలించారు. 45 శాతం మాత్రమే వర్షపాతం నమోదు కావడంతో పంటలు ఎండి పోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోతున్న వరి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దేముడునాయుడు పాల్గొన్నారు.

### లోవోల్టేజి సమస్య పరిష్కారానికి చర్యలు



తోటాడలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులు

మునగపాక : తోటాడ పరిసరాల్లో లోవోల్టేజి సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు చేప ట్టారు. తోటాడలోని సీతారామ కాలనీ, తారక రామ కాలనీ, పద్మశాలి వీధి తదితర ప్రాంతాల్లో తరచూ ప్రజలు లోవోల్టేజి సమస్యతో సతమతం అవుతున్నారు. దీనిపై సర్పంచ్ దొడ్డి మంగవేణి ఎమ్మెల్యే రమణమూర్తిరాజు దృష్టికి తీసుకురా వడంతో ఆయన సమస్య పరిష్కారానికి అధికారు లను ఆదేశించారు. తోటాడ హైస్కూల్ సమీపం లో ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చెంతనే అద నపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులు చురుగ్గా సాగుతున్నాయి.

# భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు

- పలు అవతారాల్లో అమ్మవారు
- వేడుకగా ఘటాల ఊరేగింపు
- భారీగా అన్న సమారాధనలు



దిమిలిలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు



కాగిత దుర్గా ఆలయంలో చండీయాగం నిర్వహిస్తున్న దృశ్యం



ఉమ్మలాడలో దుర్గాదేవి అమ్మవారిని దర్శించు కుంటున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్



తిమ్మాపురం గ్రామంలో కాళికాదేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ

ఎస్.రాయవరం: దేవి నవరాత్రుళ్ల ఉత్సవాలు పురస్కరించుకుని దుర్గమ్మ శనివారం భక్తులు కాళి కాదేవి అలంకరణలో దర్శన మిచ్చారు. తిమ్మా పురం గ్రామంలో నిలిపిన అమ్మవారి మండపం వద్ద పూజలు అనంతరం మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ క్రమంలో పరిసర గ్రామాలు తిమ్మాపురం, పెదుగుమ్ములూరు ,కోనవానిపాలెం, గోకులపాడు తదితర గ్రామాల వారు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శిం చుకుని అన్న ప్రసాదం స్వీకరించారు.

**దిమిలిలో కుంకుమ పూజలు**

రాంబిల్లి: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం లలితా త్రిపుర సుందరీదేవిగా దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దిమిలి, రాజారాయుడుపాలెం, మర్రిపాలెం, మామిడివాడ, నారాయణపురం తదితర గ్రామాల్లో మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో అన్న సమారాధన కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో భజనలు నిర్వహించారు.



రాజరాజేశ్వరి అలంకరణలో వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు

**కాగితలో చండీ యాగం**

నక్కపల్లి : దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని కాగిత దుర్గాదేవి ఆలయంలో శనివారం చండీ యాగం జరిగింది. వేదపండితుల ఆధ్వ ర్యంలో 32 మంది దంపతులతో ఈ మహాచండీ యాగం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం చండీయా గం, సాయంత్రం అమ్మవారికి అష్టోత్తర కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



కోలాటం ఆడుతున్న మహిళలు



తిమ్మరాజుపేట వీధుల్లో ఘటాల ఊరేగింపు



తిమ్మరాజుపేటలో కోలాటం ఆడుతున్న మహిళలు

అలాగే వివిధ గ్రామాల్లో శరన్నవరాత్రులు భక్తి శ్రద్ధ లతో నిర్వహిస్తున్నారు. నక్కపల్లి, దేవవరం, ఉద్దం డపురం, గొడిచర్ల, తదితర గ్రామాల్లో అమ్మవారి విగ్రహాల వద్ద కుంకుమపూజలు, భజనలు నిర్వ హించారు.

**ఘనంగా అన్నసమారాధనలు**

మునగపాక : దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గమ్మ మం డపాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరి గాయి. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో అన్న సమారాధనలు ఏర్పాటు చేశారు. ఉమ్మలాడలో దుర్గాదేవి అమ్మవారిని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ దర్శించుకున్నారు. ఎంపీటీసీ మొల్లేటి కృష్ణవేణి నారాయణరావు, సచివాలయ కన్వీనర్ రామకృష్ణ, కమిటీ సభ్యులు మొల్లేటి నాయుడు, డీఎల్ నాయుడు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. తోటాడ పంచాయతీ రాజీవ్ కాలనీలో ఏర్పాటు చేసిన అన్న సమారాధ నను సర్పంచ్ దొడ్డి మంగవేణి, ఎంపీటీసీ కాం



పెంజెరువు కనకదుర్గమ్మ ఆలయంలో కుంకుమ పూజలు

డ్రేగుల వెంకటలక్ష్మి ప్రారంభించారు. మాజీ ఎం పీపీ వెంకట్, వైఎస్సార్‌సీపీ నేతలు కోటేశ్వరరావు, బుద్ద రమేష్ పాల్గొన్నారు.

**తిమ్మరాజుపేటలో ఘటాల ఊరేగింపు**

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండ లంలోని తిమ్మరాజుపేటలో దసరా మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.శుక్రవారం రాత్రి గ్రామంలో ఘటాల ఊరేగింపు భక్తి శ్రద్ధలతో నిర్వ హించారు. మహిళల కోలాటాలు, చిడతలు విశేషం గా ఆకట్టుకున్నాయి.

**ఉపమాక వెంకన్నకు శరన్నవరాత్రి శోభ**

నక్కపల్లి : ప్రముఖ పుణ్యక్షేత్రం ఉపమాక వేంకటే శ్వరస్వామి ఆలయం శరన్నవరాత్రి శోభను సంత రించుకుంది. శనివారం ఆలయానికి వివిధ ప్రాం తాల నుంచి భక్తులు తరలివచ్చారు. శరన్నవరా త్రులు కావడంతో ఉదయం స్వామివారికి పంచా మృతాభిషేకం నిర్వహించారు. అనంతరం కొండ దిగువ ఉత్సవమూర్తులకు క్షేత్రపాలకుడు వేణుగో



స్వామివారికి పూజలు నిర్వహించిన దృశ్యం



తోటాడలో అన్న సమారాధనను ప్రారంభిస్తున్న సర్పంచ్ మంగవేణి, ఎంపీటీసీ వెంకటలక్ష్మి

పాలస్వామికి నిత్యార్చనలు అభిషేకాలు నిర్వహిం చిన తర్వాత భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సం దర్భంగా ఆండాళ్లమ్మ వారి సన్నిధిలో ప్రత్యేక లక్ష్మీ సహస్ర కుంకుమ పూజలు జరిగాయి. ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**రాజరాజేశ్వరీదేవిగా కన్యకాపరమేశ్వరి**

యలమంచిలి(అనకాపల్లి రూరల్): నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా పెంజెరువు కనకదుర్గమ్మ ఆలయంలో శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. కుంకుమ పూజలు, విశేష పూజల్లో పాల్గొన్నారు. దిమిలి రోడ్డు వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు శ్రీ రాజ రాజేశ్వరి అవతారంలో భక్తులను అనుగ్రహించారు. గాంధీనగరం గాయత్రీ అధ్యాత్మిక జ్ఞానపీఠంల అమ్మవారికి విశేష పూజలు ,పంచామృతాభిషేకాలు నిర్వహించారు. దుర్గా మండపాల వద్ద భవానీ భక్తులు పూజల్లో పాల్గొన్నారు. కొన్ని చోట్ల అన్న సంతర్పణలు నిర్వహించారు.

# ఆరోగ్య ప్రదాయిని జగనన్న ఆరోగ్య సురక్ష



నామవరం వైద్య శిబిరంలో రోగులకు మెడికల్ కిట్‌లు పంపిణీ చేస్తున్న చిక్కాల రామారావు



నేవీ పునరావాస కాలనీలో పోషకాహార శిబిరాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు



తిమ్మాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



అన్నవరంలో వైద్య సేవలను పరిశీలిస్తున్న తహసీల్దారు జానకమ్మ



చందనాడలో రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి మురళీకృష్ణారెడ్డి



ఒంపోలులో వైద్య సేవలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు



అంగన్‌వాడీ స్టాల్‌లో పోషక పదార్థాలను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

పాయకరావుపేట : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మో హన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదల పాలిట ఆరోగ్య ప్రదాయిని అని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామా రావు అన్నారు. శనివారం నామవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సం దర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం లో ఏ రాష్ట్రంలోను లేని విధంగా మన రాష్ట్రంలో అనేక బృహత్తరమైన పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కిం దన్నారు. అనంతరం వైద్య సిబ్బంది రోగులకు చేస్తున్న పరీక్షలకు, సేవలను పరిశీలించారు. రోగు లకు మెడికల్ కిట్లు, మందులను పంపిణీ చేశారు. శిబిరంలో ఎంపీడీవో ఎ.సాంబశివరావు పర్య వేక్షణలో 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. వైద్యులు పద్మప్రియ, తులసీ నవీన సాధారణ వైద్య సేవలు అందించారు. డాక్టర్ డి.కన కలక్ష్మి ఈఎన్‌టీ, డాక్టర్ ఇషాక్ మహమ్మద్ ఆర్థోపె టిక్ వైద్య సేవలు అందించారు. ఎంపీపీ పార్వతీ తాతారావు, ఏఎంసీ వైస్‌చైర్మన్ శ్రీను, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**ఆదర్శ పాలనకు నిదర్శనం**

రాంబిల్లి: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు ఎం తో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే యు.వి.రమణ మూర్తిరాజు(కన్నబాబు)అన్నారు. జడ్.చింతువా పరిధిలో గల నేవీ పునరావాసకాలనీలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబి రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమమే జగ నన్న ధ్యేయమన్నారు. ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఆదర్శప్రా యమైన పాలన అందిస్తున్న జగనన్నను మరోసారి ఆశీర్వదించాలన్నారు. ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కిషోర్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం : ప్రతి నిరుపేద కుటుంబానికి కార్పొరేట్ వైద్యం అందాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు అన్నారు. తిమ్మాపురం గ్రామంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిం చారు ఈ వైద్య శిబిరంలో 305 మంది రోగులు వైద్య పరీక్షలు నిర్వహించుకోగా 12 మందిని జిల్లా ఆరోగ్య శ్రీ ఆస్పత్రులకు తరలిస్తున్నట్లు చెప్పారు. పెనుగొల్లు, సర్వసిద్ధి వైద్యాధికారులు శక్తిప్రియ, రాజేశ్వరి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్ర మంలో ఎంపీడీవో రామచంద్రమూర్తి, సర్పంచ్ కర్రి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకుడు రాము పాల్గొన్నారు.

కోటవురట్ల: పేదలకు వైద్యం భారం కాకూడదనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమాన్ని నిర్వహిస్తోందని ఎంపీడీవో కాశీవిశ్వనాథ రావు అన్నారు. అన్నవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఎం పీడీవో కాశీవిశ్వనాథరావు, తహసీల్దారు జానకమ్మ వైద్య శిబిరంలో పర్యవేక్షణ చేశారు. వైద్యులు, సుదీప్, మౌనిక, ప్రత్యేక వైద్య నిపుణులు రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ శిబిరాలకు మంచి స్పందన వస్తోంద న్నారు. ఈ శిబిరాలలో 7 రకాల వైద్య పరీక్షలతో పాటు 14 రకాల వ్యాధులకు చికిత్స అందిస్తు న్నారని తెలిపారు. ఈ శిబిరంలో 368 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నట్టు తెలిపారు. 139 మంది కంటి పరీక్షలు చేయించుకోగా 45 మందికి కంటి అద్దాలు అవసరమున్నట్టు గుర్తించారని, 145 మం దిని ప్రత్యేక వైద్య నిపుణులు పరీక్షించినట్టు తెలి పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బలక్ష్మి, వైఎ స్సార్ సీపీ నాయకుడు బాబ్జీ పాల్గొన్నారు.

**చందనాడలో 600 మందికి వైద్యపరీక్షలు**

నక్కపల్లి : జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరం లాంటిదని ఏపీ పట్టణ ఆర్థిక మౌలిక సదుపా యాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శీరం నర్సింహ మూర్తి అన్నారు. శనివారం చందనాడలో జరిగిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య చరిత్రలో జగనన్న ప్రభుత్వం నూతన అధ్యాయానికి నాంది పలికింద న్నారు. పేదలకు ఇంటి వద్దే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించే బృహత్తర కార్యక్రమాన్ని అమ ల్లోకి తెచ్చిందన్నారు. శిబిరంలో మండల వైద్యా ధికారి డాక్టర్ జి.మురళీకృష్ణారెడ్డి నేతృత్వంలో వైద్య సిబ్బంది చందనాడ, బుచ్చిరాజుపేట, తమ్మయ్యపే ట, నల్లమట్టిపాలెం తదితర గ్రామాలకు చెందిన సుమారు 600 మంది వైద్యసేవలు పొందారు.

బీపీ, షుగర్, హిమోగ్లోబిన్, డెంగ్యూ, మలేరియా వంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మరో 30 మందిని నెట్‌వర్క్ ఆస్ప త్రులకు రిఫర్ చేశారు. ఐసీడీఎస్ పోషకాహార స్టాల్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో మండల పరిపాలనాధికారి సీతారామరాజు, సర్పంచ్ భార్గవ్, ఎంపీటీసీ సభ్యుడు తిరుపతిరావు, ఎంపీ డీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**ఒంపోలులో..**

మునగపాక: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదల ఆరోగ్యానికి భరోసా కలుగుతుందని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు అన్నారు. ఒంపోలులో శని వారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబి రాన్ని ఆయన సందర్శించారు. ప్రతి ఒక్కరూ ఆరో గ్యవంతంగా ఉండడమే లక్ష్యంగా జగన్‌మోహన్‌రెడ్డి సురక్ష కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకువ చ్చారన్నారు. ఈ శిబిరాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ సూరిబా బు,ఎంపీపీ జయలక్ష్మి,జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి) : పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతం పాటు పడుతూ, ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్న సీఎం జగనన్న సంపూర్ణ ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు అన్నారు. తిమ్మరాజు పేటలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష సురక్ష శిబిరంలో ఆయన మాట్లాడారు. ఐసీడీఎస్ పోషకాహార స్టాల్స్‌ను సందర్శించారు. ఈ శిబిరంలో 368 రోగులు వైద్య పరీక్షలు చేయిం చుకున్నారు. వారిలో 15 మందిని ఉన్నత ఆస్పత్రు లకు సిఫారసు చేశారు. ఎంపీపీ కోన బుజ్జి, పిన్నం రాజు వాసు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరులకు ఘన నివాళులు



పోలీసు అమరవీరుల దినోత్సవం ర్యాలీ నిర్వహిస్తున్న స్థానిక పోలీసులు



అడ్డురోడ్డులో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

పాయకరావుపేట : పోలీసు అమర వీరుల దినో త్సవం సందర్భంగా స్థానిక పోలీసు సిబ్బంది పట్ట ణంలో ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమర వీరు లకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఘనం గా నివాళులు అర్పించారు. పట్టణంలో గల పోలీసు స్టేషన్ నుంచి బైపాస్ సెంటర్ మీదుగా పట్టణంలో గల సూర్యమహల్ సెంటర్ నుంచి గౌతమ్ థియే టర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎస్.ఐ ఎస్. రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**అడ్డురోడ్డులో ర్యాలీ**

ఎస్.రాయవరం : విధి నిర్వహణలో ఉన్న పోలీ సులు మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వ హించాలని నక్కపల్లి సీఐ అప్పన్న అన్నారు. నక్కప ల్లి సర్కిల్ పరిధిలో అడ్డురోడ్డు జంక్షన్‌లో శనివారం పోలీసు సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కొత్త జాతీయ రహదారి నుంచి పాత జాతీయ రహదా రికి వరకు ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమరవీ రుల త్యాగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రసాదరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): పోలీసుల అమర వీరుల త్యాగాలు మరువలేనివని అచ్యుతాపురం సీఐ మురళీరావు అన్నారు. అచ్యుతాపురం మండల కేంద్రంలో శనివారం పోలీసుల అమర వీరుల దినో త్సవాన్ని పురష్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఆ సందర్భంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమాల్లో అచ్యుతాపురం ఎస్ఐ సన్యాసినాయుడు, దీన బంధు, మల్లేశ్వర రావు, ఏఎస్ఐలు, హెచ్‌సీలు పాల్గొన్నారు.

# సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

మునగపాక: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు అన్నారు, ఒంపోలులో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సకా లంలో మెరుగైన సేవలందించేందుకు అందుబాటు లోకి తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ ప్రజల నుం చి విశేష స్పందన అందుకుంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సర్పం చ్ సూరిబాబు, ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంట కోట స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మం



ఒంపోలులో సచివాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

డల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి జానకీరామ్, వైఎస్సార్‌సీపీ నేతలు శ్రీరా మమూర్తి, జానకీరామ్ పాల్గొన్నారు.

# ఉచిత సేవలందించిన ప్రైవేటు వైద్యులు

యలమంచిలి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబి రాలకు ప్రభుత్వ వైద్యులతో పాటు ప్రైవేట్ వైద్యులు కూడా తమ వంతు సేవలందిస్తున్నారు. పట్టణ పరిధిలో ఉన్న 5 ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులు ఇటీవల పట్టణంలో తులసీనగర్ బాలికో న్నత పాఠశాల, పెద్దపల్లిలో నిర్వహించిన వైద్య శిబి రాల్లో ప్రజలకు సేవలందజేసిన ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యుల వద్దకు వెళ్లి మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, మున్సిపల్ కమిషనర్ కె.కొండల రావు మున్సిపల్ వైస్ చైర్మన్ అర్రెపు గుప్తా, శనివారం ప్రత్యేకంగా అభినందించారు. పట్టణం లో స్టేషన్ రోడ్డులో ఉన్న విజ్జు డెంటల్ కేర్ ఆస్పత్రి వైద్యుడు సింహాద్రినా యుడు, రామవర నర్సింగ్ హోమ్ వైద్యుడు మోహతాజీ ,ఆదిత్య ఆస్పత్రి వైద్యుడు, వెంకటేశ్వర ఆస్పత్రి వైద్యుడు గిరి లను ప్రశంసాపత్రంతో



వైద్యుడు సింహాద్రినాయుడును అభినందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, మున్సిపల్ కమిషనర్ కొండలరావు

అభినందించారు. నిస్వార్థంగా సేవ చేసే వైద్యులకు సమాజంలో ఎప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుంద న్నారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారిణి శ్రీలక్ష్మి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# సహకార సంఘ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మునగపాక : సహకార సంఘ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నాగులా పల్లి పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మళ్ల ఉమా మహే శ్వరరావు కోరారు. నాగులాపల్లి పీఏసీఎస్ ద్వారా జగనన్న పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా 13 మంది మహిళా పాడి రైతులకు రూ.6లక్షల రుణం అందజేశారు. సంఘ సభ్యు లకు రూ.6.43 లక్షల మేర బోనస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘ సభ్యులకు అవసరమయ్యే సేవలను అం దజేస్తున్నామన్నారు. మహిళలు ఆర్థికంగా అభి వృద్ధి చెందేందుకు అమూల్ దోహదపడుతుం దన్నారు. సంఘ సభ్యులను ప్రోత్సహించేందుకు బోనస్ అందజేస్తున్నామన్నారు. 15శాతం మేర బోనస్ అందజేసి సభ్యులను ప్రోత్సహిస్తున్నామ న్నారు. పాలకవర్గ సభ్యులు నరాలశెట్టి బాబూరావు, కొయిలాడ ఎర్రయ్యనాయుడు, సీఈవో మళ్ల స్వామి, సభ్యులు వెంకటప్పారావు, మళ్ల ఆదినారాయణ, సూరిఅప్పారావు, కృష్ణ, శరగడం లక్ష్మి పాల్గొన్నారు.



మహిళా రైతులకు రుణం అందజేస్తున్న నాగులాపల్లి పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి ఉమా మహేశ్వరరావు